

భక్తిశ్రద్ధలతో జరుపుకునేది



బతుకమ్మ అంటేనే గుర్తుకు వచ్చేది తొమ్మిది రోజుల పండుగ. మొదటిరోజు నుంచి చివరిరోజు వరకు తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ విశిష్ట తను వివరిస్తూ బతుకమ్మ ఆడుతూ చిన్నా, పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొంటాం. చివరి రోజు ఘనంగా నిమజ్జనం చేస్తాం.

– బోనెల్ల రజిత, హుజూరాబాద్

పూలను పూజించే పండుగ



ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను భక్తిశ్ర ద్ధలతో పూజిస్తూ జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ. ప్రకృతిని పూజిస్తూ కొలిచే గొప్ప పండుగ. తీరొక్క పూలను అందంగా పేర్చి పూజలు చేసే సంప్రదాయం తెలంగాణకే సొంతం. భక్తిశ్రద్ధలతో మహిళలు జరుపుకునే పండుగ ఇది.

– కొడగని రత్న, బోర్నపల్లి

సంప్రదాయాల మేళవింపు



బతుకమ్మ అంటేనే శాస్త్రీయత, సాంప్ర దాయాల కలబోతనే పెద్దల మాట వాస్తవం. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించి మనం ఆరగించే ప్రసాదం మన ఆరోగ్యాన్ని కాపాడే ఔషధంగా పనిచేస్తుంది. అందుకే బతుకమ్మ మన జీవితంలో భాగమైంది.

– గొస్కుల విద్యశ్రీ, హుజూరాబాద్

క్లుప్తంగా

బీటీ రోడ్డు మంజూరు చేయాలని వినతి

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామం నుంచి పోతిరెడ్డిపేట వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని, రోడ్డు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని హుజూరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు మడ్డి ప్రశాంత్‌తో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిసి కోరారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి పీఆర్ డీఈతో మాట్లాడి రూ.2.16 కోట్ల నిధుల మంజూరుకు ఎస్టిమేషన్ వేసి ప్రపోజల్ పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డికి బీఆర్‌ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు



జెండా ఆవిష్కరణలో కార్మికులు

శంకరపట్నం: చేనేత కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆముదాలపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు వెల్దండి రమణ అన్నారు. మండలంలోని ఆముదాలపల్లి సహకార సంఘం మహాసభ ఆదివారం సంఘం అధ్యక్షుడు రమణ అధ్యక్షతన నిర్వహించారు. నేతన్న పొదుపు, భీమా, భరోసా పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సంఘం ఏర్పడినప్పటి నుంచి కార్మికులు ఉపాధి పొందుతున్నారని తెలి పారు. కార్యక్రమంలో డీవో ఎం.ఏ. హజర్ వాహబ్, ఉపాధ్యక్షుడు జనార్ధన్, డైరెక్టర్ రామచంద్రం, శంకరయ్య, స్వప్న, వెంకరాజం, మేనేజర్ వెంకటరాజయ్య, సభ్యులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఇల్లందకుంట: రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్ల లోన్ బడ్జెట్ కేటాయించడం పట్ల నూర్‌బాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకుడు ఎండీ.రఫీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఎన్నిప్రభుత్వాలు మారిన ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని, మొదటిసారి దూదేకుల అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దికుమార్, కబ్రస్తాన్ మండల అధ్యక్షుడు హుస్సేన్, సంఘం రాష్ట్ర నాయకులు అన్వర్‌బాబు, లాల్‌మహ్మద్, మండల మైనార్టీసెల్ అధ్యక్షుడు అజ్గర్‌పాషా, సిరిసేడు మైనార్టీసెల్ అధ్యక్షుడు గఫూర్ అబ్బాస్, అలీ తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ వీక్షణ



మన్‌కీ బాత్ వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని 38వ బూత్ బీజేపీ అధ్యక్షుడు కాపర్తి అనిల్ గృహంలో ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నాయకులు వీక్షించారు. దేశ సంస్కృతి, సంప్రదాయాల గూర్చి వివరించటంతో పాటు జీవన విధానాలను పీఎం వివరిస్తున్నారని, ఆయన బాటలో నడుద్దామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నాయకులు తూర్పాటి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, బోరగల సారయ్య, కొలిపాక వెంకటేశ్, తాళ్లపల్లి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందుర్తి సైన్స్ టీచర్‌కు అవార్డు



చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి జెడ్పీపాఠశాల సైన్స్ టీచర్ బాష బత్తిని ఓదెలుకుమార్ రాష్ట్ర జెట్(జటాధర) ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. 2023 ఏప్రిల్‌లో స్థాపించిన జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి, విద్యార్థుల ఉత్తీర్ణతకు కష్టపడుతున్న ఉపాధ్యాయులను సన్మానిస్తుంది. అందులో భాగంగానే 29న హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఓదెలుకుమార్‌ను సన్మానించనుంది. లో కాస్టు, నో కాస్టుతో విద్యార్థులకు సంబంధిత సబ్జెక్ట్‌లో పోటీలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు తీసుకెళ్లడం, జిల్లాలోని ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నందుకు అవార్డుకు ఎంపికైనట్టు ఓదెలుకుమార్ ఆదివారం తెలిపారు. ఎంపిక పట్ల డీఈఓ, ఎంఈఓ, సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



జమ్మికుంట: ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ అధికారులు,



గంగాధరలో.. ఎంపీవో, కార్యదర్శులు

సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం

చిగురుమామిడి: మండలంలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేశారు. చౌరస్తాలు, చావడీలు, చెరువు, కుంటల వద్ద స్థలాలను చదును చేసి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.

మానకొండూర్: మండలంలోని గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలతో పాటు వీధిదీపాల ఏర్పాటు, బతుకమ్మ ఆడే ప్రదేశంలో హైమాస్ట్ లైట్లు, స్థలాల చదును చేయడం, మట్టి పోయడం, నీటి సౌకర్యం వంటి కార్యక్రమాలు చేపట్టారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తామని సీఐ సంజీవ్ తెలిపారు.

గంగాధర: మండలంలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను ఎంపీవో గౌరి రమేశ్, కార్యదర్శులు దీపక్, లావణ్య, రేణుక, లచ్చయ్య పరిశీలించారు.



చిగురుమామిడి: ఇందుర్తిలో లైట్ల ఏర్పాటు

ఆస్ట్రేలియాలో బతుకమ్మ వేడుకలు

చొప్పదండి/గంగాధర: ఆస్ట్రేలియాలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఏడు సముద్రాలు దాటిన తెలంగాణ సాంప్రదాయాలను ఆచరించడం అభినందనీయమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పండుగలకు ప్రాధాన్యతం ఇస్తుందన్నారు. వేడుకల్లో అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ కుమార్ చొల్లూరి, ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి గుర్రం, కార్యదర్శి దయాకర్ బచ్చు, ప్రతినిధులు ఉమేష్ వంగపల్లి, సంతోష్‌రావు ఎకె, విజయ నల్ల, శ్రీకళారూపిరెడ్డి, ప్రియాంక కర్క, విజయ్‌కూర బోయిన, ప్రేమలత వాసాల, విరించిరెడ్డి ఎక్కంటి, హరిత తన్నీరు పాల్గొన్నారు.



తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే సత్యం

కొనుగోళ్ల సందడి

జమ్మికుంట: పట్టణం, మండలంలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పూర్తయ్యాయి. లైటింగ్, బతుకమ్మ ఘాట్ల ఏర్పాట్లను మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, టౌన్ సీఐ రామకృష్ణ పరిశీలించారు. పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. గాంధీచౌక్ వద్ద పండుగ పూలు, సామగ్రి కొనుగోళ్ల సందడి నెలకొంది.

రామడుగు: మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆయా గ్రామాల్లో పూల కొనుగోళ్ల సందడి నెలకొంది.



జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌక్ వద్ద పూలు, సామగ్రి కొనుగోలు సందడి



రామడుగు: వెదిర మార్కెట్‌లో..

ప్రత్యేక పూజలు

చిగురుమామిడి: చిగురుమామిడి శివారులోని శ్రీపాంబండ పంచముఖాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఉమేశ్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయానికి పలువురు భక్తులు ఆదివారం వస్తువులు బహూకరణ చేశారు. రామడుగు మండలం గుండి, గోపాల్‌రావుపేటకు చెందిన పీచు భవానీశ్రీనివాస్‌రెడ్డి గొడుగు, దీపం సెట్టు, హైదరాబాద్‌కు చెందిన ఈటల బిందువికాస్, నక్షత్ర హారతిసెట్, అలాగే అనుముల గాయత్రికిరణ్‌రెడ్డి దీపాల సెట్ అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి దాతలను సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బద్దం తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



చిగురుమామిడి: పూజలు చేస్తున్న భక్తులు



గన్నేరువరం: ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయానికి వస్తువులు వితరణ చేస్తున్న భక్తులు

గుర్రం జాషువా జయంతి



హుజూరాబాద్: పట్టణంలోని విజ్ఞాన వికాస కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీస్ నాయకుల ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. జాషువా రచనలు, సేవలను కొనియాడారు. ఆయన రచనలు సమాజంలో ఎంతో మార్పు తీసుకొచ్చాయన్నారు. బుచ్చయ్య, మల్లయ్య, శ్రీనివాస్, సంజీవ్, రమేష్, తదితరులున్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి



హుజూరాబాద్: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్, మండల నాయకులు గణేష్, రాధాకృష్ణ, సాయికిరణ్, రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

జమ్మికుంట: మండలంలోని బిజిగిరిషరీఫ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు, హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన సోమ నగేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. నగేశ్‌కు భార్య సంగీత, ఇద్దరు పిల్లలు. చికిత్సకు లక్షలు ఖర్చు చేసినా ప్రాణాలు దక్కలేదు. మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు రూ.90వేలు, టీటీయూ కరీంనగర్ జిల్లాశాఖ తరుపున రూ.పదివేలు సేకరించి మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అవాల నరహరి, మర్రి అవినాశ్, దబ్బెట రవీందర్, కొడిగూటి తిరుపతి, ఆకుల వేణుగోపాల్, దేవోజు నాగరాజు పలువురు పాల్గొన్నారు.

ఘన స్వాగతం

మానకొండూర్: మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన మోదుంపల్లి మహేశ్వరి గ్రూప్ 1లో రాణించి డీఎస్పీగా పోస్టింగ్ తీసుకొని ఆదివారం గ్రామానికి రాగా గ్రామస్తులు ఊరేగింపుతో ఘన స్వాగతం పలికారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలవేసి మాట్లాడారు. తల్లిదండ్రుల కష్టంతోనే కష్టపడి చదివి కొలువు కొట్టానని, తండ్రి శంకరయ్య బతికుంటే సంతోషపడేవాడని భావోద్వేగానికి గురయ్యారు. కష్టపడి చదవితే ఉద్యోగం సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు రామన్న, బాబుదేవ్, మల్లన్న, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అదనపు బస్సు సర్వీసు

గన్నేరువరం: బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు అదనపు బస్సు సర్వీసుకు హామీ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కరీంనగర్ ఆర్టీసీ డిపో రీజినల్ మేనేజర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్లను కలిశామన్నారు. కరీంనగర్ నుంచి ఖాసీంపేట, గన్నేరువరం, మాదాపూర్, జంగపల్లి, గుండ్లపల్లి గ్రామాల మీదుగా బస్సు సర్వీసు ఉంటుందన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

దేశ నిర్మాణమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం

చొప్పదండి: హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్‌ఎస్‌ఎస్ కృషి చేస్తోందని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యవాహ ఉచ్చిడి పద్మారెడ్డి అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో విజయదశమి ఉత్సవం నిర్వహించగా మాజీ సబ్ రిజిస్ట్రార్ గుర్రం ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

రామడుగు: ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి జనజాగరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సంఘ్ చాలక్ చక్రవర్తుల రమణచారి తెలిపారు. మండల కేంద్రంలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే లక్ష్యంగా ఆర్‌ఎస్‌ఎస్ పని చేస్తుందన్నారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందని, హిందుత్వ జీవన విధానం, విశ్వశాంతి ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు కలిగేటి ఎల్లన్న, డబుల్‌కార్ ప్రవీణ్, శ్రీపెల్లి రామకృష్ణ, పాకాల రాములుగౌడ్, ఒంటెల కరుణాకర్‌రెడ్డి స్వయం సేవకులు పాల్గొన్నారు.



గన్నేరువరం: గన్నేరువరం నుంచి ఖాసీంపేట వెళ్లే రహదారి పక్కన విద్యుత్ స్తంభానికి తీగ చెట్టు అల్లుకుంటూ విద్యుత్ తీగల వరకు వెళ్లింది. తీగలకు ఏ చిన్న చెట్టు కొమ్మలు తగిలినా విద్యుత్ సమస్యలు తలెత్తే ప్రమాదముంటుంది. అధికారులు దృష్టి సారించాలని వినియోగదారులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227



రామడుగు: గుండి శ్రీవిరలేశ్వరస్వామి ఆలయంలో కుంకుమపూజలో పాల్గొన్న మహిళలు

కుంకుమపూజ.. అన్నదానం

హుజూరాబాద్: పట్టణంలోని 26వ వార్డులో రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. అనంతరం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు డ్రాలో భాగంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తదిరతులున్నారు.

జమ్మికుంట: పట్టణంలోని దుర్గాదేవి భక్తులు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. మోత్కులగూడెంలో పల్లకి సేవ, 21వ వార్డు, హౌజింగ్‌బోర్డు కాలనీల్లోని మండపాల్లో మహాచండి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మండలంలోని కోరపల్లిలో 108 కలశ పూజ, మాచనపల్లిలో చండీయాగంతోపాటు మహా అన్నదానం చేపట్టారు. మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ కౌన్సిలర్ శ్రీపతినరేశ్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలోని జ్ఞాన సరస్వతి అమ్మవారికి భక్తులు పట్టు వస్త్రాలు సమర్పించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతీ రూపంలో దర్శనం ఇచ్చారు. పట్టణానికి చెందిన గుర్రం స్వరూప, జయప్రద, కవిత, విజయ, పద్మ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలతో పాటు ఒడిబియ్యం, అలంకరణ వస్తువులు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు జగన్మోహన్‌స్వామి, నవ్యకుమార్ ఆశీర్వచనాలు అందించారు. మాతా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభాకరాచర్యుల దంపతులు అన్నదానం నిర్వహించారు.

రామడుగు: మండలంలోని పలు గ్రామాలలో దుర్గామాత మండపాల వద్ద ఆదివారం కుంకుమ పూజ నిర్వహించారు. గోపాల్‌రావుపేట నేచర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమపూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.

శంకరపట్నం: కేశవపట్నం బ్రహ్మవిద్యాశ్రమంలో ఆదివారం బాలికలకు పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు ఆశీర్వదించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించగా మఠాధిపతులు పాల్గొని ప్రవచనాలు చేశారు.



జమ్మికుంట: పూజలు చేస్తున్న భక్తులు



చొప్పదండి: పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న భక్తులు



శంకరపట్నం: చిన్నారులను ఆశీర్వదిస్తున్న తల్లిదండ్రులు



హుజూరాబాద్: చీరల పంపిణీలో కమిషనర్



జమ్మికుంట: 21వ వార్డులో మహా అన్నదానం